రాష్ట్ర డీజీపీని కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ బుధవారం విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ నూతన ఎస్పీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజల భద్రతను కాపాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని డిజిపి సూచించినట్లు తెలిపారు. డీజీపీ సూచనలను మార్గదర్శకంగా తీసుకుని జిల్లాలో చట్టవ్యవస్థను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో సులభంగా అందుబాటులో ఉండే పోలీసింగ్ కొనసాగిస్తానని అన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 18 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి పేర్కొ న్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నంచి వివిధ రకాల సమస్యలపై వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే వాటికి పరిష్కారం చూపడమే ప్రజా దర్బార్ ఉద్దేశమన్నారు. సమస్యలపై బిటెక్ రవి స్పందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

దండయాత్ర

దోమల దండయాత్రతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వీటి దాడికి పగలూ, రాత్రి తేడా లేకుండా తీవ్రస్థాయిలో ప్రజలను కుట్టిపడేస్తున్నాయి. దోమల దాడి నుంచి తప్పించుకునేందుకు ఎన్ని రెమిడీలు తీసుకుంటున్నా ఉపయోగం లేకుండా పోతోంది. ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లాలో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు పెరుగుతున్నాయి. దోమలను నియంత్రించే చర్యలు తీసుకోవలసిన సంబంధిత శాఖలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. - విశాలాంధ్ర-రాజంపేట

ఇటీవల కురిసిన వర్షాలతో ఒక్కసారిగా పెరిగిపోయిన దోమలను నియంత్రించటం ప్రజల వల్ల కావటం లేదు. పంచాయతీ రాజ్ శాఖ గాని, సంబంధిత పంచాయతీలు గానీ ఇప్పటి వరకు దోమల నివారణకు ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. జిల్లా వైద్యారోగ్యశాఖ కూడా తమ స్థాయికి తగ్గట్లు వ్యవహరించక పోవటంతో ప్రజలకు దోమల బెడద ఎక్కువైపోయింది. ఈ నేపథ్యంలోనే జిల్లాలో డెంగీ, మలేరియా కేసులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది.అధికారికంగా ఇప్పటి వరకు దాదాపు కొన్ని డెంగీ అనుమానిత కేసులు నమోదు కాగా.. అనధికారికంగా ఎక్కువగానే మలేరియా కేసులు నమోదవుతున్నాయి.

పెరుగుతున్న దోమలు..

వర్షాకాలం మొదలైన దగ్గర నుంచి ఓ పది రోజుల కిందటి వరకు జిల్లా వ్యాప్తంగా సాధారణ వర్షాలే కురిశాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన కారణంగా జిల్లాలో గడిచిన ఎనిమిది, తొమ్మిది రోజులుగా ముసురు పట్టి ఉంది. సరిగ్గా ఎండలు లేకపోవటం, ఎక్కడపడితే అక్కడ వర్షపు, మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల పెరుగుదలకు దారితీసింది. పల్లెటూర్లు, పట్టణాలు, పట్టణ శివారు ప్రాంతాలు అనే తేడా లేకుండా... జిల్లా వ్యాప్తంగా దోమల బెడద తీవ్రస్థాయిలో ఉంది. సాయంత్రం నాలుగు గంటల నుంచే దోమల దాడి మొదలవుతోందని, ఈ దోమల దండయాత్రతో రాత్రంతా జాగారం చేయాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు.

పని చేయని రెమిడీలు..

దోమల దాడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఎప్పటి నుంచే ఆల్‌అవుట్లు, గుడ్నైట్లు, దోమల చక్రాలు వినియోగిస్తున్నారు. వాస్తవంగా గతంలో ఇవి కొంతవరకు ప్రభావం చూపేవి. దోమలను గదిలోకి రాకుండా అడ్డుపడేవి. అయితే ఇటీవల ఇవి కూడా ఏ మాత్రం ప్రభావం చూపలేక పోతున్నాయి. మార్కెట్ లో దోమల నివారణకు సంబంధించి కొత్తగా ఏది పుట్టుకొస్తే దానిని ప్రజలు ఇబ్బడి ముబ్బడిగా కొనేసున్నారు. వీటికోసం వేలల్లో ఖర్చు పెడుతున్నారు. అయినా ఏమాత్రం ఫలితం కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు, వాటిని అరికట్టేందుకు ప్రభుత్వమే తక్షణ చర్యలు

..మిగతా 2లో

పెరుగుతున్న మలేరియా, డెంగీ కేసులు..

దోమల విజృంభణతో జిల్లాలో డెంగీ, మలేరియా కేసులు రోజురోజుకీ పెరుగుతున్నట్లు సమాచారం. ఇదే తరహాలో మలేరియా కేసులు కూడా ఎక్కువగానే ఉన్నట్లు సమాచారం. ప్రతిరోజూ వంద లాది మంది జ్వర బాధితులు ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రైవేట్ ల్యాబ్ ల్లో రూ. వేలకు వేలు ఖర్చు చేసి రక్తపరీక్షలు చేయిం చుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ ల్యాబ్‌లన్నీ పేషంట్లతో నిండిపోతున్నాయి. ఇక ఈ జ్వరాల తీవ్రతకు సం బంధించిన లెక్క జిల్లా అధికారుల దగ్గర ఉన్నప్పటికీ వైద్య ఆరోగ్య శాఖ ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

- విజృంభిస్తున్న విష జ్వరాలు.!
- గ్రామీణ, పట్టణ ప్రాంతాలల్లో పెరిగిన దోమల బెడద.!
- చీకటి పడితే చాలు.. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వైనం
- తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు.. చర్యలు చేపట్టని అధికార యంత్రాంగం

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక వైసిపి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజలతో మమేకమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుస్థిరపాలన అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సందర్భంగా వేముల మండలానికి చెందిన కొంత మంది యువకులు వైసిపిలో చేరారు.

ఎర్రగుంట్లలో ఐపి బాంబులు

ఎర్రగుంట్ల ప్రాంతంలో ఇటీవల అప్పులు చేసి ఐపి పెట్టే వారి సంఖ్య అధికమవుతుండడంతో రుణాలు ఇచ్చిన వారు లబోదిబోమంటున్న ఘటనలు కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుండటంతో అనేక రకాల వ్యాపారాలు వెలిశాయి. ఇదే అదునుగా కొంతమంది తమ వ్యాపారాల కోసం అంటూ అప్పులు చేయడం, మరికొందరు విలాస జీవితాల కోసం రుణం తీసుకొని పుచ్చుకున్న డబ్బును ఎగవేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. - విశాలాంధ్ర-ఎర్రగుంట్ల

- పెద్ద మొత్తాల్లో ఎగవేతలు..
- హడలెత్తుతున్న రుణదాతలు..
- ఇదే బాటలో మరికొందరు..

గత కొన్ని నెలల క్రితం మండల పరిధిలోని చిలమకూరు గ్రామానికి చెందిన ఓ వ్యాపారి సుమారు రూ.కోట్ల మేర అప్పులు చేసి మొండిచేయి చూపడం జరిగింది. ఈ వ్యవహారంలో ఇదివరకు ఇక్కడ పనిచేసిన ఓ పోలీసాయనకు ఐపిదారుడు రూ. కొన్ని లక్షలు ముట్టజెప్పి తనకు ఇబ్బందులు లేకుండా రక్షణ కవచం ఏర్పాటు చేసుకున్నట్లు ప్రచారంలో ఉంది. ఇటీవల ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన ఒకరు రూ కోట్లలో అప్పులు చేసి తుదకు 20శాతం మేర చెల్లించడం కొసమెరుపు. తాజాగా వేముల మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఇక్కడ నివసిస్తూ సుమారు రూ. 2కోట్ల మేర అప్పులు చేసి ఇచ్చిన వారికి తిప్పలు పెడుతున్నట్లు తెలిసింది.

..మిగతా 2లో

పింఛ ప్రాజెక్టు పరిశీలన

- రాజంపేట సబ్ కలెక్టర్ భావన

విశాలాంధ్ర-సుండుపల్లె: ప్రాజెక్టు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన తెలిపారు. బుధవారం మండలంలోని పింఛ యర్రపురెడ్డి ఆది నారాయణరెడ్డి ప్రాజెక్టును భారీ వర్షాల నేపథ్యంలో ఆమె పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత నిలువ చేస్తున్నారు. కాలువల ద్వారా, గేట్ల ద్వారా ఎంత విడుదల చేస్తున్నారు. అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పించా దిగువ భాగంలో నది పరివాహక

..మిగతా 2లో

ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-వీరబల్లి: ప్రజల సమస్యలు తక్షణమే పరిశీలించాలని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశంలో శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి సమస్య సీసీ రోడ్లపై అధికారులు నిఘా ఉంచాలని ప్రజలు ఏ పార్టీలో ఉన్నా కూడా అందరికీ సానుకూలంగా పనిచేయాలని ఎన్నికలప్పుడే పార్టీలని ఎన్నికలు పోయిన తర్వాత అందరూ సమానమేనని కావున ప్రతి ఒక్కరు మండల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి సమస్యలు ఉండే చోట ట్యాంకర్ల ద్వారా నాయనా త్రాగునీటి కోసం కృషి చేస్తున్నానని తెలిపారు వీరబల్లె టౌన్‌లో ఎంపీ గ్రాండ్ కింద ఉచిత మినరల్ వాటర్ నాలుగు సంవత్సరాల నుండి సరఫరా చేస్తున్నామని తెలిపారు.

..మిగతా 2లో

క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉత్సాహం

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: క్రీడలతో విద్యార్థిని విద్యార్థులు మానసిక ఉత్సాహం తో ఉంటారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శివకుమారి అన్నారు. ఆదర్శ పాఠశాలలో బుధవారం క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని అభినందన సమావేశం నిర్వహించారు. స్థానిక పిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా ఆటల పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో అండర్-17 కబడ్డీ బాల బాలికల విభాగం, అండర్-14 బాలుర భాగం, అండర్-14 కోకో బాలికల విభాగంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎంఈఓ ప్రిన్సిపాల్ వ్యాయామ టీచర్లు విద్యార్థులను అభినందించారు.

ఎంపిడిఓను సత్కరించిన జెడ్పిటిసి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండల అభివృద్ధి అధికారిగా పూర్తి బాధ్యతలు చేపట్టిన ఆర్ నాగిరెడ్డికి జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలెంకోట చంద్రయ్య శాలువా కప్పి పూల మాలవేసి ఘనంగా సత్కరించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు జెఆర్పి తుపాకుల సుబ్బరాయుడు ఎంపిడిఓ కు అభినందనలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.

ఘనంగా పిఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి అధ్వర్యంలో బుధవారం పుల్లంపేటలో కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి కేక్‌కట్ అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు ముక్కా విశాల్ రెడ్డి, సాయివికాస్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, మహేంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఏఎస్ఐ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర-నందలూరు: ఏఎస్ఐ సుబ్బరాయుడు సేవలు ఎనలేనివని రాజంపేట రూరల్ సీఐ బీవీ రమణ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న సుబ్బరాయుడుకు ఆత్మీయ అభినందన సభను ఎస్సై మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వక్తలు సుబ్బరాయుడు సేవలను కొనియాడారు. అనంతరం పూలమాల, శాలవాలతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ సూర్యనారాయణ, జంగంశెట్టి సుబ్బయ్య, సంజీవ రాయుడు, మణియాదవ్, అశోక్ కుమార్, గురు ప్రసాద్, తోట కేదార్నాథ్, గురువి గారి వాసు, కొట్టె శ్రీహరి లక్ష్మీ నరసయ్య, చుక్క యానాది, మోదపోతుల రాము, హిమగిరినాథ్ యాదవ్, ఉప్పు శెట్టి రెడ్డయ్య, పోలీసులు పాల్గొన్నారు.

ప్రయాణికుల కల నెలవేరేనా

విశాలాంధ్ర-ముద్దనూరు: స్థానిక ముద్దనూరు రైల్వేస్టేషన్లో పలు రైళ్లు ఆపాలని మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఎంపీ అవినాష్ రెడ్డి కి అందజేశారు. వారు ఎంపీతో మాట్లాడుతూ మూడు నుండి నాలుగు రైళ్లు మాత్రమే ఆగుతున్నాయని, చుట్టుపక్కల పట్టణాలు జమ్మలమడుగు, పులివెందుల నియోజకవర్గం నుండి కూడా ప్రజలు ప్రయాణించే వారని, కరోనా రావడంతో కొన్ని రైళ్లు మాత్రమే ఆగుతున్నాయని, గతంలో చదువు కోసం కానీ, వ్యాపార నిమిత్తం కానీ దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్యాసింజర్,ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుతూ ఉండేవని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, కావున మళ్ళీ ముద్దనూరు రైల్వే స్టేషన్ కు పూర్వ వైభవం తీసుకురావాలని వారు ఎంపీని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించి సమస్యను రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. మండల వైసీపీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దండయాత్ర

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పట్టించుకోని అధికార యంత్రాంగం..

జిల్లాలో దోమలు ఇంత పెద్ద స్థాయిలో దండయాత్ర చేస్తున్నా అటు పంచాయతీరాజ్ గానీ, ఇటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కనీస నివారణ చర్యలు ఇప్పటి వరకు చేపట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫాగింగ్ చేయటం, లార్వాను తినే చేప పిల్లలను వదలటం, ప్రజలను చైతన్య పరచటం వంటి కార్యక్రమాలు ఇప్పటికీ గ్రామాల్లో జరగలేదని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న ప్రదేశాల్లో ఇప్పటి వరకు అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు దోమల నుండి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

ఎర్రగుంట్లలో ఐపి బాంబులు

మొదటి పేజీ తరువాయి

సదరు వ్యక్తి పోలీసు శాఖను సంప్రదించి తన వద్ద ఉన్న మేర 40 శాతం వరకు తిరిగి ఇవ్వగలవాడను అంటూ చెపుతుండటం గమనార్హం. పట్టణానికి చెందిన మరో వ్యక్తి రూ. కొన్ని కోట్లు అప్పుచేసి సరైన సమాధానం చెప్పకపోవడంతో రుణాలు ఇచ్చిన వారు సదరు వ్యక్తి ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సివస్తోంది. ఇతడి ఆస్తులు ఇప్పటికే కుదవలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది రూ. లక్షలు, రూ. కోట్లలో ఐపిలు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. త్వరలో మరో ఒకరిద్దరు వ్యక్తులు కూడా ఇదే బాటలో పయనించేందుకు మానసికంగా సిద్ధమైనట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా కొద్దో గొప్పో వడ్డీలు తమకు దక్కుతాయి అన్న ఆశతో కొందరు ఇలా అప్పులు ఇవ్వడం అనంతరం అవి వసూలు కాక ఇబ్బందులకు గురి అవుతుండడం జరుగుతోంది.

ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఎంపీడీవో జవహర్ బాబు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో త్రాగునీరు సిసి రోడ్లు అభివృద్ధి చేస్తాన్నారు అనంతరం అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వారి సమస్యలు చెప్పడం జరిగింది ముఖ్యంగా పశువైద్యాధికారి డాక్టర్ గణేష్ పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు గతంలో పశువుల ఆసుపత్రిలో కరెంట్ షర్క్యూట్ తో మెటీరియల్ కాలిపోవడం జరిగిందని కావున నూతన బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ప్రస్తుతానికి మెటీరియల్ కూడా నిలవ చేసుకున్న దానికి రూము లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి త్వరలోనే నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. మండలంలో నెలకొన్న సమస్యల దృశ్య ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు ముందుండాలని మంచినీటి కొరత రాకుండా చూడాలని విషద్వారాలు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, సచివాలయ సిబ్బంది మండల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాయచోటిలోని డివిఆర్ జోష్ కరాటే స్కూల్ విద్యార్థులు ఆదివారం కర్నూల్లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో జగదీష్ కుమార్ కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో నేషనల్ స్థాయి పోటీలు జరిగాయి. అందులో రాయచోటికి చెందిన జోష్ కరాటే స్కూల్ విద్యార్థులు 10మంది పాల్గొన్నారు. వేరు వేరు వెయిట్ కేటగిరీలలో పది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ళదైన శైలిలో సత్తా చాటుకుని పథకాలు సాధించడం జరిగింది. అందులో ముగ్గురు విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించగా, ముగ్గురు విద్యార్థులు సిల్వర్ మెడల్ నలుగురు విద్యార్థులు బ్రాంచి మెడల్ సాధించారని జోష్ కరాటే స్కూల్ మాస్టర్ దేవేంద్ర కుమార్ యాదవ్,కోచ్ జోషిత్ కుమార్ యాదవ్ తెలియజేశారు. మెడల్ సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాల యజమాన్యం అభినందించారు. కరాటే మాస్టర్ దేవేంద్ర కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాయచోటి చుట్టుపక్కల మండలాల విద్యార్థులకు మంచి శిక్షణ అందించి, ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రౌండ్‌కు మట్టి తోలండి

విశాలాంధ్ర-వీరబల్లి: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్లో మట్టి తోలాలని స్థానిక ఎంపీడీవో జవహర్ బాబుకు ఈడికపల్లికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు తుమ్మల రమేష్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు గ్రౌండ్లో నీళ్లు నిల్వ ఉండి విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా ఏర్పడిందని గత నాలుగైదు సంవత్సరాల నుండి కూడా ఇదే దుస్థితి నెలకొన్నదని విద్యార్థుల కు ఆటలు ఆడుకోవడానికి కూడా చాలా ఇబ్బందిగా ఉన్నదని కావున ఈ గ్రౌండ్‌కు మట్టి తోలి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని ఆయన తెలిపారు. మెయిన్ రోడ్డు నుండి పాఠశాల లోపలికి సీసీ రోడ్డు నిర్మించాలని తెలిపారు.

పింఛ ప్రాజెక్టు పరిశీలన

మొదటి పేజీ తరువాయి

ప్రాంతంలోకి ప్రజలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పల్లెల్లో ప్రజలకు అవగాహన కల్పించేలా ఆదేశించారు. నీటి ఎద్దడికి కుంటలు చెరువులు తెగే ప్రమాదం ఉంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే నీరు అధికంగా ప్రవహించే ప్రాంతాల వద్ద రాకపోకలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహసీల్దారుకు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు గేట్లను తనకి చేశారు. ప్రాజెక్టులోకి ఎంత నీరు వస్తోందో ఎప్పటికప్పుడు పరిశీలించి, అప్రమత్తంగా ఉండి దిగువకు నీటిని విడుదల చేయాలని కోరారు. అధికారులు మండలంలోనే ఉండి ఏవైనా సమస్యలు ఏర్పడితే ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రాజెక్టు టూరిజంకు అనుకూలంగా ఉందని అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రాజెక్టు సిబ్బంది తెలియజేశారు. అనంతరం నూతనంగా జరిగిన ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం చిన్నబిడికి ప్రవహిస్తున్న నీటిని, రాయవరం దిగువ భాగంలో తెగిపోయిన మట్టి రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్ చాంద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

స్థల వివాదానికి పరిష్కారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఎగువపల్లిలోని ప్రాథమిక పాఠశాల స్థల వివాదానికి ఎట్టకేలకు బుధవారం పరిష్కారం లభించింది. గత కొంతకాలంగా శిథిలావస్థలో కొనసాగుతున్న పాఠశాల భవనానికి కొత్త భవనం నిర్మించాలంటే స్థల సమస్య తలెత్తి, దీనిపై అనేక చర్చలు జరిగినా ఫలితం రాలేదు. పాఠశాలకు ఆనుకొని పడమర దిశలో ఉన్న ఖాళీ స్థలాన్ని దానం చేయాలని లేదా విక్రయించాలని యాజమాన్యం, గ్రామస్తులు ఎన్నోసార్లు యజమాని శివారెడ్డిని కోరినా స్పందన లేకపోయింది. అయితే తాజాగా పాఠశాలకు బదిలీపై వచ్చిన శివశకుంతలమ్మ పట్టుదల, గ్రామస్తుల సహకారం, లింగాల మండల ఎమ్మార్పీ సిబ్బంది ప్రోత్సాహంతో శివారెడ్డి స్థలాన్ని పాఠశాలకు 25వేల రూపాయలకే విక్రయించడానికి అంగీకరించారు. ఈ మేరకు హామీ పత్రం కూడా అందజేశారు. స్థల సమస్య పరిష్కారం కావడంతో పాఠశాలకు కొత్త భవనం నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ సమావేశంలో మండల ఎంఈఓలు రామకృష్ణయ్య, విశ్వనాథ్ రెడ్డి, లింగాలలో పనిచేసి వెళ్లిన ఎమ్మార్పీ రాజశేఖర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు

ప్రతి ఒక్కరు అరికట్టాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-వీరబల్లి: బాల్యవివాహాలు చేసుకుని మోసపోవద్దని ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పెద్దివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా కూడా బాల్యవివాహాలు చేస్తుంటే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

వీఆర్ఓకు నివాళి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: బి కోడూరు గ్రామానికి చెందిన వీఆర్వో కర్ణం చెన్నారెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఓబుల్‌రెడ్డి మాధవరెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, లక్ష్మీనరసారెడ్డి పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-నందలూరు: రైతులు యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక దిగుబడును సాధించవచ్చని రాజంపేట వ్యవసాయ సంచాలకులు శివశంకర్ పేర్కొన్నారు. మండలంలోని పొత్తపి గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయకులు భరత్, గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

యూరియాపై రైతులకు అవగాహన: ఏడిఏ

విశాలాంధ్ర-బద్వేలు: నియోజకవర్గ పరిధిలోని గోపవరం మండలం, టి.సండ్రపల్లె పంచాయతీ నందు టి.సండ్రపల్లె యస్ రామాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి విజయ్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంని ఏడిఏ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏఈఓ ఓబయ్య, సిబ్బంది భాస్కర్ రెడ్డి, ఓబులేసు, సునంద పాల్గొన్నారు.

ఏపీఐడీసీ రాష్ట్ర డైరెక్టర్గా మల్హోత్రా

విశాలాంధ్ర-మైదుకూరు: ఏపీఐడిసి రాష్ట్ర డైరెక్టర్‌గా పందిటి మల్హోత్ర మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఎండీ రఘునాథ్ సమక్షంలో ఆయన పదవిలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి విభాగం అధికారులు మల్హోత్రకి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పందిటి మల్హోత్ర జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సాంకేతిక విద్య పూర్తి చేసిన యువతకు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయాని కాబట్టి సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కందుల ఓబుళరెడ్డి చారిటీస్ ఐటిఐలో 2023-2025 విద్య సంవత్సరంలో చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేపట్టారు. ముఖ్య అతిథిగా తులసిరెడ్డి హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో రాణించిన ప్రతి విద్యార్థికి ఆయా రంగాల్లో ఉద్యోగాలు వస్తాయాని చెప్పారు. సాంకేతిక విద్యా చదివిన విద్యార్థులు పరిశ్రమలు కూడ పెట్టుకోవచ్చు అన్నారు. స్వయం ఉపాధి అనేది ద్వారా ఆదాయం పొందవచ్చు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్ది, యువతకు మెరుగైన ఉద్యోగాలు పొందడంలో సాంకేతిక నైపుణ్యాలు విద్యా డిగ్రీల మాదిరిగానే ఉంటాయాని చెప్పారు. ఐటిఐ అధ్యాపకులు చంద్రశేఖర్, ఉత్తమారెడ్డి, ప్రభాకర్ నాయుడు, వెంకటరెడ్డి మావారధి దినపత్రిక బ్యూరో మార్కయ్య తదితరులు పాల్గొన్నారు.



మరపురాని గురుతులు

ఉమ్మడి కుటుంబాలు

విశాలాంధ్ర-పులివెందుల: ఒకప్పటి ఉమ్మడి కుటుంబాలు మరపురాని గురుతులుగా నిలిచాయి. నలభై ఏళ్ల క్రితం వరకూ గ్రామీణ ప్రాంతాల్లో ఉమ్మడి కుటుంబాలే ఎక్కువ. అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు, బాబాయిలు, అత్తమామలతో కలసి ఒకే వాకిట్లో, ఒకే ఆవరణలో జీవనం సాగించే వారు. అలాంటి ఇల్లు 'లోగిల్లు'గా పిలువబడేది. లోగిళ్లలో ఎప్పుడూ కోలాహలం, సంతోషం, కలిసిమెలసి జీవించే వాతావరణం ఉండేది. అయితే కాలక్రమేణా పరిస్థితులు మారాయి. సంస్కృతి మారింది. స్వార్థం పెరిగింది. ఉద్యోగాలు, వలసలు, ఆధునిక ఆలోచనలతో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగైపోయాయి. ఇప్పుడు మిగిలింది అణువణువునా వ్యక్తిగత జీవనశైలి. మునుపటి రోజుల్లో పెళ్లి, గృహ నిర్మాణం వంటి సందర్భాల్లో ఊరు అంతా ఒకే కుటుంబంలా సహకారం అందించేది. కలహం, కల్మషం లేకుండా ఒకరి బరువు మరొకరు మోసుకునే సహజ స్వభావం ఉండేది. వివాహానికి కావాల్సిన ఎడ్లబండ్లను కూడా పక్కింటి వారు ఇచ్చి సహాయం చేసేవారు. అది అప్పట్లో ఆనవాయితీగా కొనసాగింది. కానీ నేడు అలాంటి దృశ్యాలు మాయమయ్యాయి. సహకారం, పరస్పర విశ్వాసం కనుమరుగై, వ్యక్తిగత ప్రయోజనమే ముందుకు వచ్చింది. ఉమ్మడి జీవనం అనే విలువలు చరిత్ర పుటల్లో మాత్రమే మిగిలిపోయాయి. అలనాటి లోగిళ్లు ఇక లేవు. పరస్పర సహకారం అన్న విలువ కరిగిపోయింది. స్వార్థం పెరిగి, సమాజం వ్యక్తిగత జీవన విధానంలోనే పరిమితమైంది.

న్యూస్ రీల్

'స్వస్త్ పరివార్ నారీ ససక్తి' ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని బాకరాపురం అర్బన్ హెల్త్ సెంటరు నందు స్వస్త్ పరివార్ నారీ ససశక్తి అభియాన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు తదితర అంశాలను డాక్టర్ శాంతకుమార్ వివరించారు. మున్సిపల్ కమిషనరు రా ముడు, డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ, డిపిఎమ్‌వో సుబ్బారెడ్డి, వైద్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల పురపాలిక లోని మూడు ప్రాంతాల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణ రెడ్డి సూచనల మేరకు వేంపల్లి రోడ్డు, ప్రకాష్ నగర్, సుందరయ్య నగర్ ప్రాంతాల్లోని పురపాలిక స్థలాలలో వీటిని నిర్మించాలని తలంచి ఆ మేరకు రూ.70 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ వేంపల్లి రోడ్డు, సుందరయ్య నగర్‌లలో 5 సెంట్లలోనూ ప్రకాష్ నగర్ కాలనీలో 8 సెంట్ల విస్తీర్ణంలో వీటి నిర్మాణం ప్రత్యేక నిధులతో చేపడతామని వివరించారు. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని శేషఫణి తెలిపారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని రాజీవ్ కాలనీ, వేంపల్లి-8 విలేజ్ హెల్త్ క్లినిక్ స్వస్తనారి స్వసేక్తి పరివార్ కార్య క్రమానికి డాక్టర్ పృధ్వీ కుమార్ రెడ్డి ప్రారంభించారు. వార్డు మెంబర్ శైఫ్వుల్ల కార్యక్రమములో మహిళలకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో గర్భవతి పరీక్షలు, వ్యాధినిరోధక టీకాలు,పోషణ అభియాన్, గర్భాశయ క్యాన్సర్, బీపీ, సుగర్ పరీక్షలు, రక్తహీనత పరిక్ష లు ఉచిత సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఫక్రుద్దీన్, సూపర్వైజర్ అరుణ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు సుభద్ర, బసయ్య, కళావతి, ప్రియా, శివజ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: ప్రదాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు పులివెందులలో ఘనంగా నిర్వహించారు. పులివెందుల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీ మార్ఫ్బ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, ఆర్డిఓ చిన్నయ్య నవీన్, భాను ప్రకాష్, తేరా మహేశ్వర్ రెడ్డి, వాజ్పేయి, శ్రీరాములు, ఉపేంద్ర, రాజశేఖర్, విష్ణుయాదవ్, తిరుపాల్‌రెడ్డి, అనిల్, విజయలక్ష్మి, తరుణ్, అజయ్, టోపీబాష పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం.. అధ్వానం

- రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు - ప్రబలుతున్న జ్వరాలు

విశాలాంధ్ర-పెద్ద తిప్పసముద్రం: మండలంలోని రాపూరివాండ్లపల్లిలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. పారిశుద్ధ్య పనులు చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. గ్రామస్తులు మురుగు తొక్కుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి. మురుగునీటి కాలువలు చెత్తాచెదారంతో పేరుకుపోయి మురుగు నిలువ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో దోమలు అధికమై గ్రామస్తులు జ్వరాల బారిన పడుతున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకుంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని గ్రామవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టి వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

అతుకుల గతుకులు

విశాలాంధ్ర-రామసముద్రం: రోడ్డు అతుకుల గతుకులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాదచారులు వాహనదారులు వాపోతున్నారు మండలంలోని చెంబకూరు గ్రామం నుండి మూడు రోడ్లు కూడలి వరకు రోడ్లు అతుకుల గతుకులు ఏర్పడింది ఇప్పటి వరకు ఏడాదిలో రెండు పర్యాయాలు రోడ్లు మరమ్మతులు చేశారని నాణ్యత లోపం వల్లే ఇలా జరుగుతోందని ప్రజలు మండిపడుతున్నారు. కాస్త వర్షానికి రోడ్డు దాటి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం: జెడ్పీటీసీ లతారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీస మారెడ్డి లతారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లి గ్రామంలోస్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. లతా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో మక్కువ చూపుతూ, అంటు వ్యాధులు కానీ, జ్వరాలు కానీ, దోమల నివారణపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అందుకు అనుగుణంగా, చర్యలు తీసుకుంటూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహనా, దోమకాటు వల్ల వచ్చు వ్యాధుల గురించి అలాగే టీబీ, హెపాటేటిస్, క్యాన్సర్ పరీక్షలు అలాగే క్యాన్సర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ డాక్టర్ భవ్యశ్రీ , డాక్టర్ బాలాజీ, సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఐసిటిసి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సీడీ యస్ ప్రాజెక్టు మేనేజర్ వల్లి, భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించండి

- జువారి ప్రతినిధులకు వినతి పత్రం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ఇక్కడికి సమీపంలోని జువారి సిమెంట్ కర్మాగారపు యాజమాన్యం సమీపంలోని తుమ్మలపల్లె, పెద్దనపాడు గ్రామాల అభివృద్ధికి నిధులు వెచ్చించి సహకరించాలని టిడిపి నియోజకవర్గ బాధ్యులు సి.భూపేస్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన పంపిన పత్రాన్ని బుధవారం తుమ్మలపల్లె, పెద్దనపాడు గ్రామాలకు చెందిన బి.గంగాధర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, కె. శివారెడ్డి, వై.సురేంద్ర రెడ్డి, బి.శివారెడ్డి, కె.శ్రీనివాసులు రెడ్డి తదితరులు పరిశ్రమ ప్రతినిధులకు అందజేశారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా తమ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యంలో భాగంగా సుద్దినీటికేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. పరిశ్రమ ఏర్పాటు సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమీప గ్రామాల అభివృద్ధిని మరచి లాభాపేక్షతో వ్యవహరిస్తున్న యాజమాన్యం ఇప్పటికైనా తమ తీరు మార్చుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు.

అనారోగ్యాలతో మృతి చెందిన చిన్నయ్య కుటుంబానికి జనసేన అండ

విశాలాంధ్ర-సిద్ధవటం: అనారోగ్యాలతో బాధ పడుతూ మృతి చెందిన చెన్నయ్య కుటుంబా నికి బుధవారం రాజంపేట జనసేన పార్టీ పార్ల మెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడ్డారు. ముస్లిం మైనార్టీ నేత గౌస్ బాషా మాట్లాడుతూ మండల కేంద్రమైన సిద్ధోటంలోని బందారు పల్లె గ్రామానికి చెందిన చెన్నయ్య (70) గత కొద్ది కాలంగా అనారోగ్యాల కారణాలవల్ల తిరుపతి కడప పట్టణాల ప్రవేట్ వైద్యశాలలో వైద్య చికిత్సలు చేసుకున్నాడని అనారోగ్యాల కారణాలవల్ల మంగళవారం రాత్రి తన స్వగృహంలో మృతి చెందిన విషయం తెలుసు కొని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ స మన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో మృ తుని బంధువులకు మట్టి ఖర్చులు గాను ఆర్థిక సహాయం చేశామని పేద బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తున్న జనసేన పార్టీ నేత కృష్ణకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారని మైనారిటీ నేత గౌస్ భాషా తెలిపారు.

మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం :ఎస్ఐ రామకృష్ణ

విశాలాంధ్ర-గాలివీడు : మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు నాశనమవుతాయని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక రవిచంద్ర సీబీఎస్సీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, కాలేజీలో డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగంతో జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పానీయాలు, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి, కష్టపడి చదువుకుని మంచి మార్కులతో పాస్ అయ్యి తల్లిదండ్రులకు, గురువులకు గౌరవం తెచ్చేలా ప్రవర్తించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ షింటో ఇమ్మానుయల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు

విశాలాంధ్ర-గాలివీడు : అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, శిశువులు, చిన్నారుల పోషణపై మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సిబ్బంది పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవారం గాలివీడు-1 పరిధిలో సూపర్ వైజర్ శారదమ్మ, సోనీ, సుజాత ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలను ఘనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17 నుంచి అక్టోబర్ 16 వరకూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. చిన్నారులు, మహిళల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకే నిర్వహిస్తోందన్నారు. ఈకార్య క్రమంలో అంగన్వాడీ,ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దు :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : పేద విద్యార్థులకు వైద్య, విద్యను దూరం చేయొద్దని ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శులు ఎల్.చంద్ర, బత్తల.అరుణ్‌లు పేర్కొన్నారు.బుధవారం కడప నగరంలోని హోచిమిన్ భవన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో పీపీపీ విధాన నిర్ణయాన్ని తీసుకోవడం దారుణమన్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించాన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీకి గత సంవత్సరంలో సీట్లు కేటాయించిన సరే వాటిని రద్దుచేసి మెజారిటీ ఇచ్చిన కడప జిల్లాకు కూటమి ప్రభుత్వం కేవలం కక్ష సాధింపు చర్య కోసం తీవ్ర అన్యాయం చేసిందన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాడు అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా సమితి సభ్యులు మల్లికార్జున రెడ్డి, నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో వాహన మిత్రకు కొర్రు పెట్టడం తగదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిబంధనల పేరుతో వాహన మిత్రులకు కొర్రుపెట్టడం సరికాదని వైఎస్ఆర్టియుసి జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, నగర అధ్యక్షుడు నాగరాజులు అన్నారు. కడప జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాద యాత్రలో జగన్ ఆటో కార్మికుల స్థితి గతు లను చూసి చలించిపోయారన్నారు. వైఎస్ ఆర్ వాహన మిత్ర పథకం క్రింద రూ.10 వేలు వారి ఖాతాలలోకి బదిలీ చేశారనీ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలలుగా వాహన మిత్ర పథకా నికి తూట్లు పొడిచారన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో దాదాపు 60 శాతం ఆదాయాన్ని కోల్పోయిన ఆటో రంగం కుదేలు అయ్యిందన్నారు. ఎన్నికల హామీ ప్రకారం వాహన మిత్రను అందించాలన్నారు. లేదంటే ఆటో కార్మికు లను, వివిధ కార్మిక సంఘాలను కలుపుకొని కూటమి సర్కార్ ను గద్దె దించుతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సుదర్శన్ రాయల్, జిల్లా అధికార ప్రతినిధి ప్రసన్న కుమార్, , శ్రీధర్, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు వెంకట్రావు, జిల్లా కమిటీ సభ్యులు రిమ్స్ రాజా, షేర్ ఖాన్, జోసఫ్, రాజారత్నం, సుధాకర్, వెంకటేష్, రమణయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సిపిఐ జాతీయ మహాసభలకు గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : సెప్టెంబర్ 21 నుండి 25 వరకు చంఢీఘర్‌లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చంద్ర మాట్లాడుతూ ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభలు సిపిఐ జాతీయ మహాసభలకు ఎంపిక చేసిన ప్రతినిధులలో కడప జిల్లా నుండి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ మహాసభలలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై, 11 సంవత్సరాల మోడీ పాలనలో విద్యార్థి యువజన శ్రామిక మహిళ దళిత గిరిజన మైనారిటీ వర్గాలు, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు రూపొందించేందుకు మహాసభలు వేదిక కానున్నాయన్నారు.

రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థలో అడిషనల్ కమిషనర్ అటెండర్‌గా పనిచేయుచున్న యస్.మణికంఠ నిన్న రాత్రి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగి బ్లడ్ హ్యామరేజ్‌తో తిరుపతిలో అత్యవసర ప్రథమ చికిత్స పొందుతున్నారు. దీంతో నగరపాలక సంస్థ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు అందరు కలిసి తమ సహఉద్యోగికి రూ.1.50 లక్షలు మణికంఠకుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యం.రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ విశ్వనాథ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లూకరాజు, జివెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కడపలో "స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్"

విశాలాంధ్ర-కడప : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్టేట్ ప్రోగ్రాం నోడల్ అధికారి డాక్టర్ పెంచలయ్య, రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.నాగరాజు కడప నగరంలో యూపీహెచ్‌సి రాధాకృష్ణ నగర్‌లో "స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు, రక్తదానం ఏర్పాటు చేశారు. గర్భవతులకు, మహిళలకు, పిల్లలకు స్పెషలిస్ట్ వైద్యులచే వైద్య పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, వైద్యుల సూచన మేరకు మందుల పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎమ్.ఓ. డాక్టర్ ఏ. శశి భూషణ్ రెడ్డి, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ ఎం.వి.చంద్రారెడ్డి, డి.సి.హెచ్.ఎస్. హిమదేవి, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ బాలా ఆంజనేయులు, వైద్యాధికారి డాక్టర్ సుమధుర, డాక్టర్

రమేష్ మున్సిపల్ కార్పొరేషన్ వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

నిజాయితీని నిరూపించుకున్న న్యాయవాది వి.వినయ్ కుమార్

విశాలాంధ్ర-కడప : అన్నమయ్య జిల్లా నందలూరు కోర్టులో పనిచేస్తున్న ప్రముఖ న్యాయవాది వి. వినయ్ కుమార్ తమ నిజాయితీని నిరూపించుకున్నారు. ఈనెల 16వ తేదీ రాత్రి రైల్వేస్టేషన్ నుంచి కడప అంబేద్కర్ సర్కిల్ వరకు ఆటోలో న్యాయవాది ప్రయాణించారు. అదే సమయంలో ఓ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్‌కు సంబంధించిన సెల్ ఫోన్ వినయ్ కుమార్ ప్రయాణిస్తున్న ఆటోలో కనిపించింది. వెంటనే ఎవరో సెల్ఫోన్ మర్చిపోయి వెళ్లారని వినయ్ కుమార్ భావించి ఆ సెల్ ఫోనును తనతో పాటుగా తీసుకుని వెళ్లారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి ఉదయం వరకు ఫోన్ చేయకపోవడంతో వెంటనే బుధవారం ఉదయం కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లోని ఎస్ఐ ప్రతాపరెడ్డికి అప్పగించారు. తర్వాత పోలీసు వారు విచారించి పాఠశాల కరస్పాండెంట్‌కు అందజేశారు.

వర్షాకాలంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వర్షాకాలంలో విష జ్వరాలు ప్రబలకుండా ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాలువలలో చెత్త ఎప్పటికప్పుడు శుభ్రం చేసి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రజా వైద్యాధికారి డాక్టర్ సౌదాగిరి రమేష్ శానిటరీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నగరంలోని గౌస్ నగర్, ఓల్డ్ రిమ్స్, శంకరపురం, చిన్న చౌక్ 4,5 డివిజన్ లలో పర్యటించారు. ఇంటి యజమానులు కూడా చెత్తను రోడ్లపైన వేయకుండా ప్రతిరోజు మీ ఇంటి దగ్గరికి వస్తున్న చెత్త బండికి మీ డస్ట్ బిన్‌ను అందించవలసి ఉంటుందన్నారు.

సేవలో ఆనందం- రుచులలో ఐక్యం

విశాలాంధ్ర- చెన్నూరు : కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.రుచికరమైన వంటకాలను ప్రదర్శించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.

వివాహిత అదృశ్యం -కేసు నమోదు

విశాలాంధ్ర -మైలవరం : మండలంలోని ఓ వివాహిత అదృశ్యం అవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం ఎస్సై శ్యాంసుందర్ రెడ్డి బుధవారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. బుచ్చం పల్లె గ్రామానికి చెందిన మూడే తేజేశ్వరి 25 సంవత్సరాలు జూన్ 19వ తేదీ జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఉదయం ఎనిమిది గంటలకు పనికి వెళ్లి తిరిగి రాలేదని ఆమె భర్త మూడే కేసాలు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సదరు ఫోటోలోని వివాహిత ఆచూకీ ఎవరికైనా తెలిస్తే జమ్మలమడుగురూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నెంబర్ 9121100607,మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ నెంబర్ 9121100608లకు సంప్రదించాలని కోరారు.

మెరుగైన సేవలందించడమే ట్రాయ్ లక్ష్యం

విశాలాంధ్ర- చెన్నూరు : వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ముఖ్య ఉద్దేశమని శారద తెలియజేశారు. స్థానిక వెలుగు ఆఫీస్‌లో కమ్యూనిటీ హాల్ టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ట్రాయ్ ఏజి మెంబర్ బి.శారద మాట్లాడుతూ అవాంఛిత మొబైల్ కాల్స్ నియంత్రణ కోసము 1909 నెంబర్ను ట్రాయ్ వారు కేటాయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు అడిగిన కొన్ని ప్రశ్నలకు వారు సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ ప్రసాద్, వినియోగదారులు అంగన్వాడీ కార్యకర్తలు,వెలుగు సీసీలు, వివోలు పాల్గొన్నారు.

కులవృత్తి గొప్పతనాన్ని పెంపొందించడమే విశ్వకర్మ జయంతి ఉద్దేశ్యం

డిఆర్ఓ ఎం. విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కులవృత్తి గొప్పదనాన్ని, వైభవాన్ని, ప్రభావాన్ని, జీవనాధారాన్ని పెంపొందించడమే.. సాంకేతికతకు మూలపురుషుడైన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ప్రధాన ఉద్దేశ్యం అని.. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు తోపాటు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డా. శ్రీనివాసా చారి, ఎస్సీసి వెంకటపతి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, బీసీ వెల్ఫేర్ అధికారి అంజల పాల్గొన్నారు.

"నమస్తే ప్రోగ్రాం పైఅవగాహన

విశాలాంధ్ర-బి.కొత్తకోట:పట్టణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాం నమస్తే కార్యక్రమం అవగాహనలో భాగంగా బుధవారం బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్ పల్లవి. పట్టణ శానిటరీ ఇన్స్పెక్టర్ బాబు రెడ్డి నాయక్. నవజీవన ఆర్గనైజేషన్ మునిసిపల్ నమస్తే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జివి సుబ్రహ్మణ్య బాబుల ఆధ్వర్యంలో స్రావ్ షాపుల యజమానులకు నమస్తే కార్యక్రమం పైన అవగాహన కల్పించారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- వాల్మీకిపురం :పట్టణంలో కోదండరామాలయం ముందు దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ పులి నరేంద్ర రెడ్డి, నగర ప్రముఖులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ తప్పని సరి:ఏవో జివి ఓబులేసు

విశాలాంధ్ర - వేముల : ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన ప్రతి పంటను ఈ క్రాప్ తప్పని సరిగా చేయించుకోవాలని రైతులకు ఏవో తెల్పారు. వేముల మండలం గుండ్లపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ఏవో రైతులకు పలు సూచనలు చేశారు. ఎర్ర, గరప నేలలు ఆముదం,కంది పంటల సాగుకు అనుకూలం అయినవి అని రైతులు ఆముదం కంది పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్,వీఏఏ సంతోష్ నాయక్ పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రౌద్రాల అంకాలమ్మ గంగమ్మ దేవస్థానంలో ఈనెల 22వ తేదీ నుంచి దేవీ నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి తెలియజేశారు. ప్రతి ఏడాది దసరా సెలవుల్లో జరిగే మహారాత్రి మా దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈనెల 22వ తేదీన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారము అమ్మవారికి గావించునని తెలిపారు.

అడ్డగోలు రోడ్డు పనులు..ఉపయోగం లేని డ్రైనేజీ పనులు : సిపిఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఒకవక్క రెవిన్యూ అధికారులు మరోవక్క ఆర్ అండ్ బి అధికారులు ఒకరిపై ఒకరు స్పష్టత లేని రోడ్డు డివైడర్ డ్రైనేజీ పనులు నిలిపివేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు సిపిఐ బృందంతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని రోడ్డు పనులు అడ్డగోలుగా, రకరకాల కొలతలలో రోడ్డు ఎక్కడ నిర్మిస్తున్నారో డివైడర్ ఎక్కడ వేస్తున్నారో. డ్రైనేజీ నిర్మాణం ఎలానో అర్థం కాకుండా పోయిందన్నారు. రోడ్డు వెడల్పు ఎంతో పార్కింగ్ ప్రదేశం ఎంతో అర్థం కావడం లేదన్నారు.పార్కింగ్ ప్రదేశం ఎక్కడో తోపుడు బళ్ళు ఎక్కడ పెట్టుకోవాలో వాహనాల పార్కింగ్, జీపుల స్టాండ్, పండ్లు పూల దుకాణాలు, చిరు వ్యాపారుల అంగళ్లు మొదలగు వాటి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. సక్రమంగా రోడ్డు నిర్మాణ పనులు జరిగేలా చూడాలని సిపిఐ మండల సమితి పోరుమామిళ్ల కోరుకుంటున్నది.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సలమాల చెన్నయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కేశవ ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, మండల నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : బద్వేల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను బుధవారం వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి నియమించారు. వారిలో కాశినాయన మండలం అధ్యక్షునిగా చెన్నవరం గ్రామానికి చెందిన పుల్లూరు పెద్ద ఖాజావల్లి, గోపవరం మండలం సాంబయ్య, అట్లూరు మండలం శీలం గంగయ్య, బి.కోడూరు మండలం గురవ్వలను నియమించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి, కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

రక్షిత మంచినీరందాలి :ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : కేంద్ర పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ నుండి పైప్ లైన్ ద్వారా ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు గ్రామాలలో ట్యాంకులకు అందించాలని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి గ్రామాలలో ఫ్లోరైడ్ వాటర్ లేకుండా చూడాలని బ్రహ్మ సాగర్ నుండి శుద్ధి చేసే నీరును రక్షిత మంచినీరు మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు అందాలన్నారు. మండలంలోని 76 గ్రామాలకు గాను 46 గ్రామాలకు ప్రస్తుతం నీరు అందుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. మళ్లీ నీటి సమస్యను సమావేశంలో చర్చించుకూడదని అధికారులకు తెలియజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన మెడికల్ అధికారి మల్లేష్

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : నియోజకవర్గంలో శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ను మెడికల్ డిప్యూటీ డిహెచ్ఓ మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో వెళ్లి మెరుగైన వైద్య సేవలను ప్రజలు అందించాలన్నారు. శానిటేషన్ పనులు కలిసి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని వారికి సూచించారు.

గ్రీన్ అంబాసిడర్ మృతికి సంతాపం..ఆర్థిక సాయం

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : సోమిరెడ్డి పల్లె సచివాలయం-1 గ్రీన్ అంబాసిడర్గా గుడిమే యాకోబు పనిచేస్తూ బుధవారం తెల్లవారిజామున అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సోమిరెడ్డి పల్లె సచివాలయం ఇన్చార్జి, కార్యదర్శి మరియు డిప్యూటీ ఎంపీడీవో గంపా వెంకటసుబ్బయ్య సోమిరెడ్డి పల్లె సర్పంచ్ సోదరుడు యత్తపు సుబ్బారెడ్డి వెళ్లి యాకోబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

విశ్వకర్మను ఆదర్శంగా తీసుకోవాలి :డిఆర్ఓ మధుసూదన్ రావు

విశాలాంధ్ర-రాయచోటి:రకరకాల వృత్తులకు ఆద్యుడైన దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల వారు తమలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు తెలిపారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని నిర్వహించి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ , కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది వివిధ చేతి కుల వృత్తుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు...ఆ ఇంటికి వెలుగు

విశాలాంధ్ర-రాయచోటి: ఆడబిడ్డల చదువు ఆ ఇంటికి వెలుగని, సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని ప్రతిభా కళాశాల కరస్పాండెంట్ మానవత సంస్థ చైర్మన్, సీనియర్ బిజెపి నాయకులు అర మాటి శివగంగి రెడ్డి అన్నారు. బుధవారం శ్రీ షిర్డీసాయి మహిళా డిగ్రీ కళాశాలలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో నైతిక విలువ లపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మానవత సంస్థ, మహిళా విద్యార్థినిల మధ్య ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంకం జయచంద్రారెడ్డి, శ్రీ షిర్డీసాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చలమారెడ్డిలు కళాశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ రెడ్డి, మానవత కుటుంబ సభ్యులు వెంకటరమణ, రెడ్డెన్న, గండ్లపెంట ఖాదర్ భాష, సుదర్శన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, నరసింహా రెడ్డి, పాల్గొన్నారు.

చలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం: చక్రధర్

విశాలాంధ్ర-పీలేరు: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ (చక్రి) తెలిపారు.ఈ నెల 19న మదనపల్లి ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన భాగం జిల్లా ఉపాధ్యక్షుడు ద్వారకానాథ్ రెడ్డి విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు లోకనాథం యువ జన భాగం నియోజకవర్గం అధ్యక్షుడు దావూద్ పంచాయతీరాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి లోకనాథ్ రెడ్డి వాలంటీర్ శుభాకాంక్షలు జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో లక్ష్యాలను చేరుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి:క్రమశిక్షణ, అంకిత భావంతో ముందుకు సాగితే లక్ష్యాలను చేరుకోవచ్చునని రాయచోటి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ పబ్బిశెట్టి సురేష్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థుల కోసం స్వాగత్-2కె25 ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ హీరా రాజ్‌పుత్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ, రోటరీ క్లబ్ సభ్యుడు అష్రఫ్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకిపురం,తరిగొండ ఆలయాలకు నిధులు మంజూరు

విశాలాంధ్ర-వాల్మీకిపురం :తితిదే అధ్వర్యంలోని వాల్మీకిపురం, తరిగొండ ఆలయాల అభివృద్ధికి తితిదే రూ.7.23 కోట్ల నిధులను మంజూరు చేస్తూ, తితిదే బోర్డునిర్ణయం తీసుకుందని, త్వరలోనే తితిదే చైర్మన్, అధికారులతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయనున్నారని పీలేరు నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ మార్కెటు కమిటీ చైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వలిగట్ల, మార్కెటు కమిటీ చైర్మన్ చంద్ర మౌళి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డిలతో కలిసి ఆయన స్థానిక పట్టాభిరామాలయానికి విచ్చేసి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో వారు మాట్లాడుతూ పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అభ్యర్ధనతో తితిదే చైర్మన్ బీ.ఆర్. నాయుడు, బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి కేఈవో వీరబ్రహ్మం, సీఈ సత్యనారా యణ, ఎస్ఈ మనోహర్ సహకారంతోనే ఈ నిధులు మంజూరయ్యాయన్నారు. తరిగొండ ఆలయానికి రూ.150 రోట్లు, వాల్మీకిపురం ఆలయానికి సంబంధించి రూ.5.73కోట్లు నిధులు మంజూరయ్యిందన్నారు. ఇందులో తరిగొండ ఆలయ పుష్కరిణి అభివృద్ధికి రూ.1.50 కోట్లు, వాల్మీకిపురం పుష్కరిణి అభివృద్ధికి రూ 1.12 కోట్లు, వాల్మీకిపురం కల్యాణ వేదిక అభివృద్ధికి రూ 78 లక్షలు, రామాలను దక్షిణ రాజగోపురం నిర్మాణానికి రూ.52 లక్షలు, పట్టణంలో రెండు ఆర్చీల నిర్మాణం కోసం రూ.30 లక్షలు, తితిదే కల్యాణ మండపం అభివృద్ధికి రూ 180 కోట్లు, పార్వేట మండపం అభివృద్ధి కోసం రూ. 1.26 కోట్లు నిధులు మంజూరయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రాజేంద్రచారి, తెదేపా నాయకులు శేషాద్రిరెడ్డి కోసూరి రమేష్ పీవీ, రాజగోపాల్, రామకృష్ణ,మురళి, తేజ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-వాల్మీకిపురం : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించక పోతే నేటి నుంచి నిరవధిక సమ్మెలోకి దిగుతామని స్పష్టం చేస్తూ పంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు బుధవారు పంచాయతీ ఈవో రవీంద్రనాథ్‌కు సమ్మెనోటీసు ఇచ్చారు. అంతకు మునుపు పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు.తక్షణమే పీఎఫ్ జమతో పాటు కార్మికుల డిమాండ్లను పరిష్కరించపోతే సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, బీవీ.రమణ, వెంకటేశు, చంద్రమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

సాంఘిక విప్లవ యోధుడు పెరియార్

విశాలాంధ్ర-పీలేరు:తంద్రై పెరియార్ 146వ జయంతిని పురస్కరించుకొని స్థానిక భాస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బాస్ నాయకులతో కలిసి అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాలకుంట శ్రీనివాసులు, బాస్ నాయకులు పల్లె పోగు హరినాథ, గుండ్లూరి రవీంద్ర, ముల్లంగి గురవయ్య, సాదు రామానుజులు, సురేష్, నవీన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్‌లోన్ యాప్ సిబ్బంది వేధింపులు తాళలేక

యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-పీలేరు: ఆన్లైన్ లోన్ యాప్ సిబ్బంది వేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పీలేరులో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా వున్నాయి. పీలేరు పట్టణం కటువకాలవ వీరికి చెందిన ముబారక్ (25) చికెన్ సెంటర్ నిర్వహించుకుంటున్నారు.ఈ క్రమంలో వ్యాపార నిమిత్తం ఆన్లైన్ లోన్ యాప్‌లో అప్పు తీసుకుని వ్యాపారం సాగిస్తున్నాడు. వ్యాపారం సరిగా జరగకపోవడంతో సమయానికి కంతులు చెల్లించలేదని సిబ్బంది వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. విషయం తెలుసుకున్న పీలేరు టిడిపి నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, పురం రామ్మూర్తి, శ్రీనాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, అమర్ నాథ్ రెడ్డి,నల్లారి రియాజ్, సౌకత్ అలీ, చాన్ బాషా, స్పోర్ట్స్ మళ్లీ, ఖాదర్, సురేష్ నాయక్, నల్లారి ఫైరోజ్,జనసేన పార్టీ రవి,తదితరులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న ముబారక్ మృతదేహానికి నివాళులర్పించారు. ముబారక్ మృతి చెందడంతో మృతుడి భార్య, తల్లిదండ్రులు బోరుణ వినిపిస్తున్నారు. ఈ మేరకు పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళల ఆరోగ్యంతోనే శక్తివంతమైన కుటుంబం

విశాలాంధ్ర-రాయచోటి: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే శక్తివంతమైన కుటుంబం ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్(ఆరోగ్య వంతమైన మహిళ-శక్తి వంతమైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్, సేవా కార్యక్రమం బుధవారం పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కె.లక్ష్మీ నరసయ్యలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ స్టేట్ అబ్జర్వర్ మధుకర్, డాక్టర్ డి.సంధ్య, ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డాక్టర్ శివప్రతాప్, డిఐఓ డాక్టర్ ఉషశ్రీ, ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది, ఐసిడిఎస్ పిడి కె.హైమావతి, దేవశిరోమణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజా చైతన్య సేవా సంఘం ప్రాజెక్ట్ మేనేజర్ టి.స్వాతి వారి సిబ్బంది, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

విశాలాంధ్ర-సంబేపల్లె:సంబేపల్లె మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జయమ్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆనందించదగ్గ విషయమని, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం సంబేపల్లె మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన జయమ్మను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు రమాదేవి, శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ రాజు, ఉపాధ్యాయులు రెడ్డన్న, ఓబుల్ రెడ్డి, నాగేశ్వర నాయక్, రెడ్డయ్యరాజు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో రక్త దాన శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె:మిట్స్‌డీమ్డ్ యూనివర్సిటీలో మదనపల్లె రోటరీ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కర్ణాటక ఆద్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.రోటరీ క్లబ్ మెంబెర్ చైతన్య, యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ యెన్.ద్వారకానాథ్ మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం పట్ల చూపిన ఉత్సాహం ప్రశంసనీయమన్నారు. సుమారు 130 మందికి పైగా రక్త దానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, అడ్వైసర్ డాక్టర్ తులసి రామ్ నాయుడు, సురేంద్ర బాబు, గురుమూర్తి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్, డాక్టర్ నరేష్, మెడికల్ ఆఫీసర్ బ్లడ్ సెంటర్, డాక్టర్ చెన్నయ్య, యెన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఏటిసి క్యాంపు-7లో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీకృష్ణ గీతా శ్రమంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ యూనిట్ విద్యార్థులు ఈ నెల 7వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగినటువంటి సిఏటిసి క్యాంప్-7లో పాల్గొన్నారు. ఈ క్యాంపు 30 ఆంధ్ర బెటాలియన్ కడప నందు నిర్వహించారు.విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరినారాయణ అభినందించారు .ఈ కార్యక్రమంలో ఎన్సిసి మాస్టర్ దావీద్, కళాశాల డైరెక్టర్ పృధ్వి నారాయణ, కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మరియు ఎన్సిసి క్యాడేట్స్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు- వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సంబేపల్లె:కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలోని ఎస్ సోమవరం- బాలయ్యగారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో భాస్కర్ రెడ్డి (65) అక్కడికక్కడే మృతి చెందారు. కలకడ మండలం బాలయ్యగారిపల్లి పంచాయతీకి చెందిన భాస్కర్ రెడ్డి కలకడ సంతకు వచ్చి తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా రాయచోటి వైపు నుండి పీలేరు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాదుల్లా తెలిపారు.

స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ స్త్రీలకు వరం-డా:శ్రీగిరీష

విశాలాంధ్ర-పీలేరు:మహిళలు నేడు ఎదుర్కొంటున్న అన్ని రకాల ఆరోగ్య సమస్యల పరిష్కారనికి ఇదో చక్కటి అవకాశమని, ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని తలుపుల వైద్యాధికారులు డా: శ్రీగిరీష, డా: చంద్ర శేఖర్ నాయక్ సంయుక్తంగా అన్నారు. బుధవారం తలుపుల పంచాయతీ కార్యాలయంలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీను వాసులు, కృష్ణయ్య, కుసుమ, ఏఎన్.ఎమ్‌లు పామున్నిసా నాగవేణి,కృష్ణమ్మ, సిహెచ్ఓ చంద్రకళ, కుముద, లావణ్య,సౌజన్య పాల్గొన్నారు.

ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు:భారతదేశ 14వ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. పీలేరు పట్టణంలోని సంజీవ గాంధీ డిగ్రీ కళాశాలలో ఎన్ సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బిజెపి నాయకులు వైద్యులతో కలిసి "స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్" నూతన ఆరోగ్య ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహార కిట్లు అందజేశారు. నేటి నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు దేశవ్యాప్తంగా "సేవా పక్వాడి" పేరుతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

అణగారిన ప్రజల ఆశాజ్యోతి పెరియార్

విశాలాంధ్ర-మదనపల్లె: దేశ జనాభాలో తొంబై శాతానికి పైగా ఉన్న అణగారిన ప్రజల ఆత్మగౌరవ పతాక పెరియార్ ఇ.వి. రామస్వామినాయకర్ అని, ఆయన 147వ జయంతిలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. పెరియార్ జయంతిని పురస్కరించుకొని, బుధవారం స్థానిక బాస్ కార్యాలయంలో వీసీకే - బాస్ సంయుక్తంగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించాయి. ఈకార్య క్రమంలో బాస్, వీసీకే నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, టి.ఎ. పీర్ బాషా, సొన్నికంటి రెడ్డెప్ప, కె.టి. శేఖర్, దేగాని రమణ, వై. గంగాధర్, రవిశంకర్, తలారి కృష్ణ, బురుజు రెడ్డిప్రసాద్, బి.నరసింహులు, ప్రశాంత్, చంద్ర, మురళి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ జన్మదిన వేడుకలు..రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలో బీజేపీ ప్రొద్దుటూరు ఆధ్వర్యంలో ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి సుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, బీరం శ్రీధర్ రెడ్డి,విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల డైరెక్టర్ అరకట వేముల పృథ్వినారాయణ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో 82 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపినేతలు, మహిళ మోర్చా కోశాధికారి సివి జయలక్ష్మి, జిల్లా సెక్రెటరీ జయలక్ష్మి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, ప్రొద్దుటూరు టౌన్ ప్రెసిడెంట్లు కిరణ్ కుమార్, నరేంద్ర, సీనియర్ నాయకులు చలపతి, కంబగిరి మురళీధర్, రామసుబ్బయ్య, ముత్యాల శ్రీశ్రీ పాల్గొన్నారు.

నబ్బా బాడీ బిల్డర్స్ మీటింగ్...వైస్ ప్రెసిడెంట్ అన్సర్ ఆలీ

విశాలాంధ్ర-కడప : కడప నగరంలో కున్ కా రిస్తా ట్రస్ట్ ఆఫీసులో నబ్బా బాడి బిల్డర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈనెల 21వ తేదీన వెస్ట్ గోదావరిలో భీమవరంలో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ వుంటుంది. 21వ తేదీ ఆదివారం దీనికి కడప జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతిచోట బాడీ బిల్డర్స్‌కి సెలక్షన్స్ జరిపి ఇక్కడి నుండి టీం తీసుకుని వెళ్తాం. ఈ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ కి కడప జిల్లా నుండి షేక్ న్యా న్యూ ఆంధ్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ స్టేట్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ట్రెజరర్ ఇంతియాజ్ ఖాన్ కడప జిల్లా బడి బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం తారిక్ ఆలీ మనవాడి బిల్డింగ్ అసోసియేషన్లో సభ్యులు సీనియర్ బాడీ బిల్డర్ గతంలో మిస్టర్ రాయలసీమ సింహబలుడు అయిన ఫిరోజ్ ఖాన్,బాడి బిల్డింగ్ అసోసియేషన్ లో సభ్యులు రాజేంద్ర,ముసవీరాన్, స్వచంద్ర సేవ సంస్థలు ఉమర్,సలీం,వైస్ ప్రెసిడెంట్ షేక్. అన్సర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల సిబ్బంది సమయపాలనలో నిర్లక్ష్యం

విశాలాంధ్ర - లింగాల : లింగాల మండలంలోని సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించకపోవడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. కోమన్ నూతనలోని గ్రామ సచివాల యంలో బుధవారం నాడు సాయంత్రం నాలుగు గంటలు కాకముందే తాళం వేసి సిబ్బంది వెళ్ళిపోయారు. ఇది ఒక్క సచి వాలయం మాత్రమే కాకుండా మండలంలోని పలు సచి వాలయాల్లో సైతం ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఉదయం ఆలస్యంగా రావడం, సాయంత్రం మూడు నాలుగు గంటలకే కార్యాలయానికి తాళం వేసి వెళ్లిపోవడం జరుగుతోంది. ప్రజలు తమ పనులు జరుపుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత మండలాధికారులు తక్షణమే దీనిపై నిఘా ఉంచి, సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, సచివాలయాలు క్రమం తప్పకుండా నిర్ణీత సమ యాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

సీపీఎస్ సమస్యలపై తుది నిర్ణయం తీసుకోవాలి

విశాలాంధ్ర -సింహాద్రిపురం : మెగా డీఎస్సీ 2025 నియామకాల ముందే సీపీ ఎస్ సమస్యలపై తుది నిర్ణయం తీసుకోవాలని ఉమ్మడి కడప జిల్లా ఉద్యమ వ్యవస్థాపకులు జయప్రకాశ్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి సేవలు అందించే ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత గౌరవప్రదమైన భద్రత జీవితం గడపడం హక్కు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టి ఈ దసరాకి అయి నా సిపిఎస్ సమస్యపై తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఓపిఎస్, సిపిఎస్, ఎన్‌పిఎస్ ,జిపిఎస్ ఈ మూడు విధానాల ఉద్యోగుల మధ్య సమానతలు కలిగిస్తునే పరిపాలన కూడా ఇబ్బందులు కలిగిస్తున్నాయన్నారు. సిపిఎస్‌లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.

జూదం, బెట్టింగ్, ర్యాగింగ్ జీవితాలతో నాశనం - సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో జూదం బెట్టింగ్ ర్యాగింగ్ యువత జీవితాలను నాశనం చేస్తాయని పోలీస్ అర్బన్ సిఐ కె హెమసుందర్ రావు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు బుధవారం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గవర్నమెంట్ హైస్కూల్‌లో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనపై జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి యువతను శారీరకంగా మానసికంగా కుంగదీసి ప్రమాదంలోకి నెట్టుతాయన్నారు. సైబర్ క్రైం, వైట్ కాలర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోటర్ బైక్,ఆటో, మరియు వాహనాలు నడిపే వారు రహదారి సూత్రాలు పాటించాలన్నారు. షోషల్ మీడియాను విద్యా అభివృద్ధికి జ్ఞానం పెంపు కోసం మాత్రమే వినియోగించాలన్నారు. మోటర్ బైక్ మీద ముగ్గురు ప్రయాణించరాదన్నారు. హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేయరాదన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన కూటమి ప్రభుత్వం : ఇర్ఫాన్ భాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీ గా మార్చిందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేస్తున్నదని అన్నారు. ఆసుపత్రులకు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా విషజ్వరాలు ప్రభలుతున్నాయి, కానీ ఆరోగ్యశ్రీ తాత్కాలికంగా నిలిపివేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పేదవారు వైద్యానికి దూరం కాకూడదు- పేదరికం చికిత్సకు అడ్డు కాకూడదని పేర్కొన్నారు.

మత్తు పదార్థాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : గంజాయి, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని లక్కిరెడ్డిపల్లి సిఐ వెంకట కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రవీంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు సహదేవ రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ కృషారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ ఆదర్శం..

భాజాపా మండల అధ్యక్షుడు రమణ గౌడ్

విశాలాంధ్ర - సుండుపల్లె : భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీనీ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని భాజాప మండల అధ్యక్షుడు రమణ గౌడ్ తెలిపారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన సందర్భంగా సుండుపల్లి మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.బీజేపీ మండల అధ్యక్షులు వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రధాని స్వచ్ఛత పైన ప్రత్యేక దృష్టి సారించారని తెలియజేశారూ. దేశం కోసం, దేశ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ప్రధానిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగ శంకర్, భాజపా సీనియర్ నాయకులు సుబ్బరాజు,భవాని ప్రసాద్,రెడ్డయ్య ఆచారి, పెంచలయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుపై ఆర్టీసీ అద్దె బస్సు బోల్తా

ఆర్ అండ్ బి అధికారుల వైఫల్యం
9 మందికి స్వల్ప గాయాలు

విశాలాంధ్ర-సిద్ధవటం : ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య ధోరణికి నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయే పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. సిద్ధవటం మండలంలోని పోలీస్ పటాలయం సమీపాన భాకరాపేట-సిద్ధవటం రహదారి పెద్దవంక కల్వర్టు ఇరువైపులా సేఫ్టీ గ్రిల్స్ లేకపోవడం తో పలు వాహనాలు బోల్తా పడి పలువురు గాయాలు పాలైన ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్య ధోరణి వైఖరి పై బుధవారం బద్వేల్ నుండి కడపకు వస్తున్న ఆర్టీసీ అద్దె అల్ట్రా బస్సు అదుపుతప్పి బోల్తా పడింది,విషయం తెలుసుకున్న పోలీస్ బెటాలియన్ సిబ్బంది గాయపడిన వ్యక్తులను హుటాహుటిన 108 వాహనంలో కడప రిమ్స్ తరలింపు చేసి సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రహదారిన కడప, బద్వేల్, పోరుమామిళ్ల, ఉదయగిరి కనిగిరి, కావలి విజయవాడ అమరావతి తదితర గ్రామాలకు వెళ్లే రహదారి కల్వర్టు గత రెండేళ్ల కిందట భారీ వర్షాలకు కల్వర్టు పూర్తిగా దెబ్బ తినడంతో తూతూ మంత్రంగా ఆర్ అండ్ బి అధికారులు మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకొని పబ్బం గడిపారు తప్ప శాశ్వత మరమ్మత్తులు చేయలేదని పలువురు ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంపై పలువురు మండిపడ్డారు. బోల్తాపడ్డ ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ వెంకట నారాయణ చెప్పిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.పోలీస్ పటాలయం పెద్దవంక కల్వర్టు సమీపాన కడప నుండి బద్వేలుకు వెళ్తున్న ఎక్స్ప్రెస్ ఆర్టిసి బస్సు అతివేగంగా వస్తూ ఉండడం గమనించి కల్వర్టు రహదారిపై బస్సును నిలుపుదల చేశా అని బస్సులో ప్రయాణికులు 60 మంది పైగా ఉన్నారని అదుపుతప్పి బస్సు బోల్తా పడిందని కండక్టర్ శివయ్య పై ప్రయాణికులు పడడంతో చేతికి గాయాలయ్యాయని స్థానిక పోలీసులు పాల్గొని కడప రిమ్స్ తరలింపు చేశారని ప్రయాణికులకు కూడా కొంతమందికి స్వల్ప గాయాలు అయ్యాయని కల్వర్టు పూర్తిగా దెబ్బ తినడంతో ఇలా జరిగిందని తెలిపారు ప్రమాదం జరిగినఘటన స్థలానికి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్, బద్వేల్ కడప ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఎస్సై మహమ్మద్ రఫీ, ఆర్ అండ్ బి ఏ ఈ రామాంజనేయులు పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత తదితరులు పాల్గొన్నారు.ఈ విషయమై స్థానిక మండల ఎస్సై మహమ్మద్ రఫీ వివరణ కోరగా జరిగిన ఘటన స్థలానికి చేరుకొని బోల్తాపడ్డ ఆర్టీసీ బస్సు ను రెండు భారీ క్రేన్ల సహాయంతో బస్సును ట్రాఫిక్ అంతరాయం లేకుండా తొలగించామని కల్వర్టు వద్ద వాహనాలు నెమ్మదిగా వెళ్లేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ కండక్టర్ శివయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

వేతనాలు నై.. సమ్మెకు సై...

- మళ్లీ సమ్మెబాట వైపు.. పారిశుధ్య కార్మికుల చూపు..

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయతీ ఈవోగా బాధ్యతలు చేపట్టినా పారిశుధ్య కార్మికులు సమ్మెబాట పట్టేందుకు సై అంటున్నారు. ఈవో విధుల చేరగానే తమ వేతనాలు అందుతాయని పారిశుధ్య సిబ్బంది విధులకు హాజరయ్యారు. వారం రోజులు గడిచినా వేతనాలు అందలేదు. తమ సమస్యను అటు కలెక్టరు, డిపివో కూడా పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు." కొత్త ఈఓ వచ్చిన వెంటనే పారిశుధ్య కార్మికుల బ్యాంకు ఆకౌంట్ లోకి జీతాలు వేస్తామని కొత్త ఈఓను కూడ నియామకం చేస్తామని సమస్యలు తీరుతాయాని కాబట్టి తిరిగి విధుల్లోకి చేరి పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి చెప్పిన మాటలను నమ్మి పారిశుధ్య సిబ్బంది విధుల్లోకి చేరామని వారు తెలిపారు. డిపిఓ వేంపల్లెకు కొత్త ఈఓను వేయడం కూడ వేసి 7 రోజులు అయ్యింది. కాని పంచాయతీ కార్యాలయంలో పని చేసే పారిశుధ్య కార్మికులతో పాటు ఇతర విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందికి కూడ ఇంత వరకు జీతాలు వేయలేదు. జీతాలు వస్తాయి తమ కష్టాలు తీరుతాయాని ఎంతో సంతోషంగా ఉన్న నిరుపేద కార్మికుల ఆశలు కొత్త ఈఓ వచ్చిన తర్వాత కూడ ఆడి ఆశలు ఆయ్యాయి. వారం రోజుల నుండి పారిశుధ్యం పనులు చేస్తున్న పని చేయించుకోవడం తప్పా ఇంత వరకు జీతాలపై అధికారులు ఏమీ మాట్లాడక పోవడంతో బుధవారం నుండీ మళ్లీ సమ్మెలోకి వెళ్లుతున్నట్లు పారిశుధ్య కార్మికులు తెలిపినట్లు వార్డు మెంబర్ ఆంజనేయులు తెలిపారు. కార్మికుల జీతాలు విషయంపై కొత్తగా వచ్చిన ఈఓ పట్టించుకోక పోవడం వలనే కార్మికులు సమ్మె బాటలోకి వెళ్ళుతున్నారని చెప్పారు.

రాత్రి కురిసిన వర్షానికి చెత్త వేంపల్లెలో ఎక్కడి పడితే అక్కడ రోడ్లపై ఉందని దీంతో ప్రజలు, వాహనదారులు చాలా అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. ఇచ్చిన హమీ మేరకు అధికారులు జీతాలు చెల్లించి ఉంటే ఇంత వరకు సమస్య రాదని పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే చెత్త సమస్య ఉత్పన్నం అవుతున్నట్లు తెలిపారు. జీతాలు చెల్లించి పారిశుధ్య కార్మికులు సమ్మెలోకి వెళ్లికుండా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. జీతాలు వేస్తామని కాలయాపన చేయడం సమంజసం కాదని చెప్పారు. ఇప్పటికైనా తమక రావాల్సిన వేతనాలు ఇవ్వాలని లేదంటే మళ్లీ సమ్మెకు దిగుతామని వారు తేల్చిచెప్పారు.

తడిసి ముద్దైన పాఠశాల

- భయం గుప్పెట్లో విద్యార్థులు

విశాలాంధ్ర-బి.కొత్తకోట: మండలంలోని సూరపువారిపల్లి పంచాయతీలోని కొత్తవుడియం ప్రాథమిక పాఠశాల గత వర్షానికి పూర్తిగా తడిసి వర్షపునీరు పాఠశాలలో చేరింది దీంతో పాఠశాల ఎప్పుడు కూలుతుందో అని భయం గుప్పెట్లో విద్యార్థులు గడుపుతున్నారు వారి తల్లిదండ్రులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో 14మంది విద్యార్థులు చవుకునుచున్నారు. ఆ పాఠశాలలో 14మంది పిల్లలకు ఒక ఉపాధ్యాయుని నియమించింది ప్రభుత్వం. కొత్తవుడియం పాఠశాలలో మంగళవారం రాత్రి బుధవారం తెల్లవారుజామున కురిషిన వర్షానికి స్కూలు అంత తడిసి పై కప్పు, గోడలు అంత లీక్ కారడం వల్ల పిల్లలు చాలా ఇబ్బంది పడుచున్నారు. పాఠశాలలో పిల్లలు చీపురు, బట్టలతో క్లిన్ చేయడం పిల్లల తల్లిదండ్రులు, ప్రజల మనసును కలచివేసింది. పాఠశాల లోపల అంత తడిసిపోవడంతో పిల్లలు బయట నిలబడి పోవాల్సిన పరిస్థి ఏర్పడింది. పాఠశాల తడచడం వల్ల మధ్యాహ్న భోజనం వంట వండే వారింటిలో కూర్చొని భోజనం చేశామని విద్యార్థులు వాపోయారు.

అలాగే పాఠశాల తరగతి గది పెచ్చులు ఊడి పిల్లలపై పడుతాయోమో అని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం నాడు-నేడు క్రింద స్కూల్ అభివృద్ధి చేసాం అని చెప్పుకున్న పాలకుల మాటలకు కొత్తవుడియం పాఠశాల నిదర్శనం అని అక్కడ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు కొత్తవు డియం పాఠశాలల పరిశీలించి శిథిలా వ్యవస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్తగా నిర్మాణాలు చేపట్టాలని వారు అంటున్నారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాజంపేట: విశ్వ నాయకుడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బుధవారం రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే పారిశుధ్య కార్మికులను బిజెపి నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమం బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్, బిజెపి ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలో భారత్ దేశాన్ని నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చేసిన ఘనత వారిదన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, మున్సిపల్ కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి

విశాలాంధ్ర-రామాపురం: మహిళలు, చిన్న పిల్లలు, ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఆనందంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని రామాపురం వైద్యాధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రామాపురం మండలంలోని గోపగుడిపల్లె గ్రామంలో ఆయన స్వస్థ నారి సశక్త్ పరివారం అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది రేఖా నాయక్, ఉమ మహేశ్వరి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

- జేపీసీ నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని నాయకులు ప్రకటించారు. ఇక్కడి రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఆర్‌టిపిపి) బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పెద్ద ఎత్తున ఐక్యతా నినాదాలు చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, 1999-2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు డైరెక్ట్ పేమెంట్ ఇవ్వడం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. 2022లో ఆమోదించిన పి.ఆర్.సి అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని, మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎనర్జీ అసిస్టెంట్లకు ఏపీ ఎస్సి సర్వీస్ రూల్స్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారంలో కాలయాపన చేస్తే పరిస్థితులు మరింత తీవ్రంగా మారుతాయని జేఏసీ నాయకులు హెచ్చరించారు.

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీలో ఏడు ఎనిమిది వార్డులకు సంబంధించి సిమెంటు రోడ్డు డ్రైనేజీ 23 లక్షలు 37 వేల రూపాయలు నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్న ఏడవ వార్డు కౌన్సిలర్ ఏపీ సుమలత మైదుకూరు మున్సిపాలిటీకి ఒక కోటి 87లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే 130కోట్ల రూపాయల నిధులతో మైదుకూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ఏడు కోట్ల రూపాయల నిధులు తక్షణమే మంజూరు అయ్యాయని మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శీను, పుట్టా ప్రభాకర్ యాదవ్, గుండం రాజు సుబ్బయ్య, బండి సుబ్బరాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సమ్మ అవ్వకు ఆశ్రమంతో బంధం తీరిపోయింది

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కొన్ని రోజుల క్రితమే నా అన్నవాళ్ళు ఎవరూ లేని నర్సమ్మ అవ్వ ఆశ్రమంలో చేరింది. వయసు దాదాపు తొంబై సంవత్సరాలు ఉంటాయి. నంద్యాల జిల్లా కానాల మండలం హైస్కూల్ కొట్టాల గ్రామానికి చెందిన అవ్వకు వృద్ధాప్యం వలన శరీరంలో పట్టు లేక మంచానికే పరిమితం అయింది. ఈ ఉదయం పలకరిద్దామని వెళ్లి చూడగా దేహం నిర్జీవంగా పడి ఉంది. ఈరోజు వరకే అవ్వతో మాకు బంధం ఉంది అని వెంటనే అంత్యక్రియలకు కావలసిన ఏర్పాట్లు చేసాము. మన సంస్థ ప్రతినిధులు చెముడూరి వీరాస్వామి, సుంకె వెంకటేశ్వర్లు, చిన్ని సునీల్ కుమార్‌తో కలిసి సంప్రదాయ బద్దంగా నర్సమ్మ అవ్వకు చివరిసారి వీడ్కోలు పలికాము అని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి తెలియజేశారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట పారిశుధ్య లోపం

- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-వీరబల్లి: స్థానిక ఎంపీడీవో కార్యాలయం గేట్ ఎదుర పారిశుధ్య లోపం ఏర్పడింది వర్షం వస్తే గేటు నుండి దాటడానికి అధికారులు కూడా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ఇలా ఉంటే గ్రామాల అభివృద్ధి ఎలా ఉంటాయో నని చర్చించుకుంటున్నారు. బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశం సమావేశానికి ఎమ్మెల్యే ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు రావడం జరిగింది వీరందరూ కూడా గేటు దాటుకొని వెళ్లాల్సి ఉంది కానీ ప్రతి ఒక్కరు కూడా ఎంపీడీవో ఆఫీసు ఎదుటి ఇలా ఉంటే ఎలా వెళ్లాలని ఒకరికి ఒకరు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎంపీడీవో ఆఫీస్ గేట్ వద్ద పారిశుధ్య లోపం లేకుండా చేయాలని పలువురు తెలిపారు.

దసరా మహోత్సవాలకు చమర్తికి ఆహ్వానం

విశాలాంధ్ర-రాజంపేట: శ్రీ మత్కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవ రాత్ర మహోత్సవా లకు రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుని ముఖ్యఅతి థిగా ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు. బుధవారం రాజంపేట తెలుగుదే శం పార్టీ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి శ్రీమత్క న్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్ర బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాజంపేటలో దేవి శరన్నవరాత్రులు ఎంతో వైభవోపేతంగా జరపడం చాలా అభినందనీయం అని, రాజంపేట దసరా ఉత్సవాలకు ప్రత్యేకత ఉందని, అలాగే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయాలని, అలాగే అమ్మవారి కృప ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆలయ కమిటీ సభ్యులు గ్రంధి నాగ సత్యనారాయణ, తలిశెట్టి రమేష్, రవికుమార్, పురుషోత్తం, పద్మశ్రీ మనీ, వెంకటేశ్వర్లు, నవీన్, సత్యనారాయణ, చంద్ర, సింగంశెట్టి రవి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సంజీవరావు, సంబావు వెంకటరమణ, లీగల్ సెల్ అధ్యక్షులు టి. లక్ష్మీనారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.